Telugu Bhakti Pages
**www.telugubhakti.com**

Printer Friendly Version

Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.

**Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/**

# గుర్వష్టకమ్

శరీరం సురూపం తథా వా కళత్రం
యశ శ్చారు చిత్రం ధనం మేరుతుల్యమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు, సుందరమైన శరీరము, రూపవతియగు భార్య, ఉన్నతమైన యశస్సు, మేరుపర్వతమంత ధనమున్నను లాభమేమిటి?*

కళత్రం ధనం పుత్రపౌత్రాది సర్వం
గృహం బాంధవాః సర్వమేతద్ధి జాతమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు - భార్య, ధనము, పుత్రపౌత్రాదులు, గృహము, బంధుబలము అన్నివున్నను ప్రయోజనమేమిటి?*

షడఙ్గాదివేదో ముఖే శాస్త్రవిద్యా
కవిత్వాది గద్యం సుపద్యం కరోతి ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*శిక్షా, కల్ప, వ్యాకరణ, నిరుక్త, ఛన్దో జ్యోతిషము అనే ఆరు అంగములతో కూడిన చతుర్వేదములు, తదితర శాస్త్రవిద్యలు కంఠస్థము లైనవి. కవిత్వము, గద్యపద్యములు చెప్పగల సామర్ధ్యము కలదు. అయినను మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడుప్రయోజనమేమిటి?*

విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్యః
సదాచారవృత్తేషు మత్తో న చాన్యః ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు - విదేశములందు సన్మానించ బడినను, స్వదేశములో ఖ్యాతిగడించినను, తనకంటే సదాచారుడు లేడను తలపుకలిగినను ఫలమేమిటి?*

క్షమామణ్డలే భూప భూపాలబృన్దైః
సదా సేవితం యస్య పాదారవిన్దమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*మనస్సు గురుపాదపద్మములయందు లయము కానప్పుడు - పృథ్విపై రాజులు, రారాజులు పాదాక్రాంతులైనను ఫలమేమిటి?*

యశో మే గతం దిక్షు దానప్రతాపాత్
జగద్వస్తు సర్వం కరే యత్ ప్రసాదాత్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*దానవీరుడుగా పేరు దిగంతాలు నిండినా, ఈ విశ్వములో పొందదగిన వస్తువులన్ని సమకూరినా ఇవి యంతయు ఎవ్వరి ప్రసాదమువల్ల లభించాయో, అట్టి గురుదేవుని పాదపద్మములపై భక్తి నిలుపనిచో ఫలమేముంది?*

న భోగో న యోగో న వా వాజిరాజౌ
న కాన్తాసుఖే నైవ విత్తేషు చిత్తమ్ ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*యోగ భోగములు లేవు. రాజ్య రథ గజ తురగాదులు కావాలనే కోర్కెలులేవు. కాంతాధ్యాస లేదు. అయినప్పటికి, శ్రీ గురుదేవుని పాదపద్మములపై మనస్సు లగ్నము చేయనిచో ఫలమేముంది?*

అరణ్యేన వా స్వస్య గేహే న కార్యే
న దేహే మనో వర్తతే మే త్వనర్ఘ్యే ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*'గార్హస్థ్య , వానప్రస్థముల కోర్కెలేదు. ఏ పనియందు అభిలాషలేదు. శరీరకోరికలులేవు. అమూల్యమైన దానిని పొందగోరుచున్నాను' అనే దంభాచారి మనస్సు గురుదేవుని పాదపద్మము లపై లగ్నము కానిచో లాభమేమిటి?*

అనర్ఘ్యాణి రత్నాని భుక్తాని సమ్యక్
సమాలిఙ్గితా కామినీ యామినీషు ।
మనశ్చే న్న లగ్నం గురోరఙ్ఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్ ॥

*వెలకట్టలేని రత్నములు సమకూరాయి. రాత్రులందు కామినీ సమాగమసుఖము లభించింది. అయినప్పటికి మనస్సు గురుదేవుని పాదపద్మములపై లగ్నము కానిచో లాభమేమిటి?*

గురోరష్టకం యః పఠేత్ పుణ్యదేహీ
యతి ర్భూపతి ర్బ్రహ్మచారీ చ గేహీ ।
లభేత్ వాఞ్ఛితార్థం పరం బ్రహ్మసంజ్ఞః
గురోరుక్తవాక్యే మనో యస్య లగ్నమ్ ॥

*యతి, రాజు, బ్రహ్మచారి, గృహస్థు ఎవ్వరైనా ఈ గురు అష్టకాన్ని చదివితే పునీతుడు అవుతాడు. గురువాక్యమును విశ్వసించువాడు బ్రహ్మతత్వమును పొందుతాడు.*

ఇతి శ్రీశంకర భగవత్పూజ్యపాద విరచితా గుర్వష్టకమ్ ॥